## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:293 | సోమవారం మే 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆల్చిప్పల కోసం నదిలో దిగి..

## ఒకే కుటుంబంలోని 8మంది మృతి



బెంగళూరు : కర్ణాటకలోని తత్తెహక్కలు నదిలో వేటకు దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. జాలర్ల సాయంతో 8మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో 7మంది మహిళలు, ఒకరు పురుషుడు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో నదిలో ఆల్చిప్పలు విరివిగా దొరుకుతాయి. దీంతో భత్కళ తాలూకా సిరాలి గ్రామానికి చెందిన ఓ కుటుంబం (14మంది) ఉదయం 10గంటల సమయంలో ఆల్చిప్పల కోసం నదిలోకి దిగారు.

మిగతాది 2లో

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం: రూబియో



మిగతాది 2లో

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు



- ఈ ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించాం
- తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దు
- వర్షాలతో ధాన్యం తడిచినా కొనుగోలు చేయాల్సిందే

2లో

## 'డిజిటల్ అరెస్టు'తో.. వృద్ధురాలి నుంచి రూ.24 కోట్లు లూటీ



2లో

# కొనసాగుతున్న ఎండల తీవ్రత



## తూర్పుగోదావరి జిల్లాలో 48.3 డిగ్రీలు

- తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఏపీలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు

చిట్యాల (తూర్పుగోదావరి జిల్లా) --- 48.3°C
పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా) --- 48.1°C
తణుకు (పశ్చిమగోదావరి జిల్లా) --- 48.1°C
కుక్కునూరు (ఏలూరు జిల్లా) --- 47.3°C
కూనవరం (పోలవరం జిల్లా) --- 47.3°C
నందివాడ (కృష్ణా జిల్లా) --- 47.1°C

17 జిల్లాల్లోని 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయి.

రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 మధ్య బయటకు రావద్దు. అప్రమత్తంగా ఉండండి.

### తెలంగాణలో..



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం కుంచవెల్లిలో --- 46.5°C
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో --- 46.4°C
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో --- 46.3°C

2లో

## విద్యార్థి మిత్ర కిట్లపై వైకాపాది తప్పుడు ప్రచారం: మంత్రి లోకేశ్



అమరావతి: విద్యార్థి మిత్ర కిట్లు నిలిపివేశామని వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూనిఫామ్, షూ, బ్యాగ్‌లు, పుస్తకాలు ఇవ్వడం లేదనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచే నాటికి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందిస్తామన్నారు. యూనిఫామ్, బ్యాగులు, బూట్ల పంపిణీ నెలరోజులు ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా కిట్ల పంపిణీలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. అధికారుల ప్రకటనను వక్రీకరించడం జగన్ వంకరబుద్ధికి నిదర్శనమని విమర్శించారు.

## కాలినడకన తిరుమల చేరుకున్న రామ్మోహన్ నాయుడు దంపతులు



2లో

## మొక్క జొన్న కొనుగోళ్లపై సీఎం కీలక నిర్ణయం: మంత్రి తుమ్మల



2లో

హైదరాబాద్: మొక్క జొన్న కొనుగోళ్లపై కేంద్రం స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ. 4వేల కోట్లకు అదనంగా మరో రూ. 1800 కోట్లు.. సీఎం కేటాయించారని చెప్పారు. ఈ ఏడాది రబీ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న భారీ దిగుబడుల వచ్చిన నేపథ్యంలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రూ. 1100 కోట్లతో మొక్క జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

## పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు..

### రాజపత్రం విడుదల చేసిన కలెక్టర్



2లో

బాపట్ల: బాపట్ల జిల్లా పిట్టలవానిపాలేనికి చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తూ కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదివారం రాజపత్రం విడుదల చేశారు. క్రైస్తవ మతం ఆచరిస్తున్న పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని కోరుతూ పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలేనికి చెందిన అక్కల రామిరెడ్డి ఫిర్యాదు చేశారు.

# ప్రభుత్వ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం



- జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు: భట్టి విక్రమార్క
- రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు పథకం ద్వారా లాభం
- ప్రభుత్వ పథకాలపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోంది
- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఇంటింటి ప్రచారం చేపడతాం
- కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజా సంక్షేమం దెబ్బతిందని భట్టి విమర్శ
- మహిళలకు వడ్డీలేని రుణాలపై గత ప్రభుత్వం హామీ నిలబెట్టుకోలేదన్నారు

ఖమ్మం కార్పొరేషన్: రాష్ట్ర అవతరణ వేడుకను పురస్కరించుకుని జూన్ రెండో తేదీ నుంచి ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని, తద్వారా రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టేందుకు త్వరలో ఇంటింటి ప్రచారం చేపడతామన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే, అనంతరం అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు.

2లో

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల మండలం, మే 24;**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని తన సొంత మండలమైన రెంటచింతల లోని సమస్యలను పరిష్కరించినందుకు గాను మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రతి మండలంలో నిర్వహించి అక్కడ ప్రజలను కూడా పరిష్కరించాలని ఎమ్మెల్యే ని శివారెడ్డి కోరారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



నవులూరి శివారెడ్డి, మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి.

## చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



దాతకు బాండ్లను అందజేస్తున్న ఏఈవో మెట్టపల్లి దుర్గారావు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 24 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం విజయవాడ వాస్తవ్యులు ఆలపాటి సాంబశివరావు కుటుంబ సభ్యులు రూ.1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# చాయిస్ ఈజ్ యువర్స్ మిస్టర్ జగన్‌రెడ్డి!

ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు.
తమ కుటుంబంలో జరిగిన మూడు మరణాలను ప్రస్తావించడం ద్వారా మళ్లీ సానుభూతి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారేమో తెలియదుగానీ తమ కుటుంబ రక్త చరిత్రను ఆయనే బయటపెట్టుకున్నారు. రాజారెడ్డి (వైఎస్ తండ్రి) ఎలాంటి వారు? ఎన్ని నేరాలు చేశారు? వంటి విషయాలను తాను సీఎం అయ్యాక ప్రజలు మరచిపోయేలా రాజశేఖరరెడ్డి చేయగలిగారు.
పోయినోళ్లందరూ మంచోళ్లని సర్దుకుపోయే ఉదారవాదం మన నైజం కాబట్టే మరణానంతరం వైఎస్ 'మహానేతగా' మారిపోయారు. నిజానికి రాజారెడ్డి కంటే వైఎస్సే 'డేంజరస్' అని సీమకు చెందిన, మరీ ముఖ్యంగా కడపకు చెందిన ఆయన ప్రత్యర్థులు గజగజ వణుకుతూ వారికి ఎదురైన భయానక అనుభవాలను చెబుతుంటారు.వైఎస్ మరణాన్ని కొంతకాలం, వివేకానంద రెడ్డి హత్యను మరికొంత కాలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి తాను తులసి మొక్కను అని చెప్పుకోవడాన్ని మించిన జోక్ మరేమి ఉంటుంది?మనం మంచివాళ్లం అవునా కాదా అన్నది ముందుగా మన కుటుంబ సభ్యులే సర్టిఫికెట్ ఇవ్వాలి. జగన్ ఉత్తమ మానవుడు అని వైఎస్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం రావాలి కదా?నిజానికి వైఎస్ కుటుంబానికి ప్రారంభంలో ఆస్తిపాస్తులు పెద్దగా లేవు. రాజారెడ్డి తండ్రి వెంకటరెడ్డి చాలా చిన్న రైతు. రాజారెడ్డి ఫ్యాక్షన్ మార్గాన్ని ఎంచుకున్న తర్వాత వైఎస్ కుటుంబానికి ఆస్తులు సమకూరడం మొదలైంది. వైఎస్ సీఎం అయ్యాక జగన్ విన్యాసాలు చూశాం. ఈ దేశ చరిత్రలోనే ఎవరూ నిర్మించలేని విధంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. పేర్ల పార్థసారథి రెడ్డి చెబుతున్నట్టుగా రాజారెడ్డి కుటుంబం రక్తపు కూడు తిని పెరిగిందన్న మాట!జగన్ గురువారం విలేకరుల సమావేశంలో నా పేరు కూడా ప్రస్తావించారు. పేరు ప్రస్తావనకే పరిమితం కాకుండా అమరావతిలో ప్లాట్ల కేటాయింపులో నా కుమారుడు, కుమార్తె అనుచిత లబ్ధి పొందినట్టుగా ఆరోపణలు చేశారు...నువ్వు ఆరోపణ చేయడం- నేను సమాధానం చెప్పడం కాదు గానీ, ఒక పని చేద్దాం! ప్లాట్ల కేటాయింపులో అధికారులను నేను గానీ, మా సిబ్బంది గానీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేసినట్టుగా జగన్ అండ్ కో రుజువు చేస్తే సదరు ప్లాట్లను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా ఇచ్చేస్తాం. జగన్ అండ్ కో మాత్రమే కాదు ఇతరులు ఎవరైనా మేం అనుచిత లబ్ధి పొందినట్టు రుజువు చేసినా సదరు ప్లాట్లను వారికి ఉచితంగా ఇచ్చేస్తాం. మేం తప్పు చేసినట్టు లేదా అయాచిత ప్రయోజనం పొందినట్టు రుజువు చేస్తే సదరు ప్లాట్లను జగన్‌కి ఇవ్వడానికి కూడా మేము సిద్ధం.తాను చేసిన ఆరోపణలపై జగన్‌కు నమ్మకం ఉంటే ఈ సవాలును స్వీకరించాలి. లేదంటే, మానవ జాతి పరిణామ క్రమంలోనే జగన్ వంటి వ్యక్తి మరొకరు ఉండరని మేం భావించాల్సి ఉంటుంది.ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు. మానవ జాతిలో తనను మించిన ఉత్తమ పురుషుడు మరొకరు లేరని భ్రమిస్తున్న ఆయన, తనను వ్యతిరేకించే వారందరూ అవినీతిపరులని, హంతకులని చిత్రించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. అయితే ఉగాది పంచాంగ శ్రవణంలో ఆయన పిలిపించుకున్న పండితుడు ఈ ఏడాది గ్రహబలం అనుకూలంగా లేదని చెప్పినట్టుగానే జగన్‌రెడ్డి గురువారంనాడు విలేకరుల సమావేశంలో చేసిన విన్యాసాలు ఆయనకే ఎదురు తగిలాయి.

# 'డిజిటల్ అరెస్టు'తో.. వృద్ధురాలి నుంచి రూ.24 కోట్లు లూటీ

మొదటిపేజీ తరువాయి
డిజిటల్ అరెస్ట్ పేరుతో ఓ వృద్ధురాలి నుంచి రూ.కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లను బెంగళూరు సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. బాధితురాలి నుంచి ఇప్పటివరకు దాదాపు రూ.24 కోట్ల నగదును నేరగాళ్లు దోచుకున్నట్లు గుర్తించారు. సైబర్ కేటుగాళ్లకు చెల్లించేందుకు బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టేందుకు బాధితురాలు బ్యాంకుకు వెళ్లగా.. సిబ్బంది అనుమానించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది.
బెంగళూరులోని శివాజీనగర్‌కు చెందిన ఓ వృద్ధురాలికి (74) ఇటీవల ఆస్తి విక్రయించడం ద్వారా భారీ మొత్తంలో నగదు సమకూరింది. ఈ విషయాన్ని పసిగట్టిన సైబర్ నేరగాళ్లు.. మనీలాండరింగ్ కేసు పెడతామంటూ ఆమెను బెదిరించడం మొదలుపెట్టారు. దీంతో భయాందోళనలకు గురైన ఆమె.. జనవరి నుంచి మే నెల మధ్య కాలంలో దాదాపు రూ.24 కోట్లను వారి ఖాతాలకు బదిలీ చేశారు.
షాపింగ్ కో హెల్పర్.. దిల్లీ స్టార్టప్‌పై నెట్టింట చర్చ
అక్కడితో ఆగని మోసగాళ్లు.. మరింత నగదు కోసం నేరగాళ్లు డిమాండ్ చేశారు. దీంతో తన వద్ద ఉన్న దాదాపు 1.3 కిలోల బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టేందుకు బాధితురాలు బ్యాంకుకు వెళ్లారు. అయితే, ఈ మధ్య ఆమె ఖాతా నుంచి భారీ మొత్తంలో నగదు లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన మేనేజర్.. అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన సైబర్ క్రైం పోలీసులు వృద్ధురాలిని విచారించారు.
భయంతో తొలుత అసలు విషయాన్ని దాచినప్పటికీ.. చివరకు 'డిజిటల్ అరెస్ట్' (ఙఅస్త్రఘ్శ్రీ ¬ాతీతీవర్) గురించి ఆమె పోలీసులకు వివరించారు. వెంటనే కేసు నమోదు చేసుకున్న అధికారులు.. ఈ విషయాన్ని విదేశాల్లో ఉన్న బాధితురాలి కుటుంబీకులకు తెలియజేశారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించి ముమ్మర దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ముంబయి, అలహాబాద్, దిల్లీలకు చెందిన ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. దోచుకున్న నగదును దాదాపు 22 ఖాతాలకు బదిలీ చేసినట్లు గుర్తించారు. దాదాపు రూ.60లక్షలను ఫ్రీజ్ చేసిన అధికారులు.. మిగతా నగదు రికవరీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.
దీనిపై సమగ్ర విచారణ అనంతరం కలెక్టర్ శనివారం రాత్రి ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.
జిల్లా స్థాయి స్క్రూటినీ కమిటీ సిఫార్సు ఆధారంగా, ఏపీ షెడ్యూల్ కులాలు..షెడ్యూల్ తెగలు..వెనుకబడిన వర్గాల కుల ధ్రువీకరణ పత్రాల రెగ్యులేషన్ చట్టం 1993, సాంఘిక సంక్షేమ శాఖ జీవో నంబరు 58 ప్రకారం తన అధికారాలను ఉపయోగిస్తూ రద్దు చేసినట్లు వినోద్‌కుమార్ రాజపత్రంలో పేర్కొన్నారు. పాస్టర్ ఆనంద్‌కు పిట్టలవానిపాలెం తహసీల్దారు 2021 మే 15, 2022 అక్టోబరు 22, 2025 ఫిబ్రవరి 2న జారీ చేసిన ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు రద్దయ్యాయన్నారు.

# మొక్క జొన్న కొనుగోళ్లపై సీఎం కీలక నిర్ణయం: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి
పొద్దుతిరుగుడు పంట 25 శాతానికి మించి కొనుగోలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు మంత్రి తుమ్మల ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాల వారీగా మొజొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుమ్మల స్పష్టం చేశారు.

# కొనసాగుతున్న ఎండల తీవ్రత.. తూర్పుగోదావరి జిల్లాలో 48.3 డిగ్రీలు

మొదటిపేజీ తరువాయి
తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఏపీలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 17 జిల్లాల్లోని 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయి. రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 మధ్య బయటకు రావద్దని.. వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.
తెలంగాణలో..
తెలంగాణలో అత్యధికంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం కుంచవెల్లిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్‌ను ఎన్నటికీ నమ్మలేం: ఉదయనిధి



డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఆ పార్టీ తమను వెన్నుపోటు పొడిచిందని దుయ్యబట్టారు. గత 20ఏళ్లుగా ఆ పార్టీ తమపై ఆధారపడి ఉందని.. ఈ రోజు అధికారం కోసం టీవీకేతో చేతులు కలిపిందని విమర్శించారు. ఈ విషయాన్ని ఎవరూ ఎప్పటికీ మర్చిపోవద్దని.. ఆ పార్టీ నేతలను భవిష్యత్తులో తమ దరిదాపుల్లోకి కూడా రానివ్వకూడదని సూచించారు. రాజకీయంగా తన ఉనికిని నిలుపుకోవడానికి కాంగ్రెస్ ఎంతటి దారుణానికి అయినా ఒడిగడుతుందని మరోసారి రుజువయ్యిందన్నారు.
దేశంలో భాజపా వరుస విజయాలకు ప్రధాని మోదీ, అమిత్ షాలే ప్రధాన కారణమని తాను ఇన్నాళ్లు భావించానని.. కానీ అది నిజం కాదని ఉదయనిధి అన్నారు. కాంగ్రెస్ నేతల అసమర్థత వల్లే ప్రజలు భాజపాకు పట్టం కడుతున్నారని.. అది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. డీఎంకేతో పొత్తు వల్లే గతంలో కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా డీఎంకే కార్యకర్తల అవిశ్రాంత కృషి వల్లే ఆ పార్టీ ఐదు సీట్లు గెలుచుకోగలిగిందన్నారు. ఆ విశ్వాసం కూడా లేకుండా కాంగ్రెస్ నేతలు గెలిచిన వెంటనే అధికారం కోసం పరుగులు తీశారని మండిపడ్డారు. త్వరలోనే తమిళనాడు ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎన్నికల్లో డీఎంకే (ఙవీఖ) పరాజయం నేపథ్యంలో అంతర్గత పార్టీ వ్యూహాల్లో దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు.

# ఆల్చిప్పల కోసం నదిలో దిగి..

మొదటిపేజీ తరువాయి
అదే సమయంలో నది ప్రవాహం పెరగడంతో వారిలో ముగ్గురు కొట్టుకుపోయారు. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా మిగిలిన వారు కూడా ప్రవాహంలో కొట్టుకుపోయారు. వెంటనే స్థానిక జాలర్లు నదిలోకి దిగి ముగ్గురిని రక్షించారు. అప్పటికే మిగిలిన వారు గల్లంతయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం: రూబియో

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని, త్వరలో ఆ దేశ బృందం భారత్‌కు రాబోతోందని విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగశాఖ మంత్రి రూబియోతో చర్చల అనంతరం.. దిల్లీలో సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. అమెరికాతో ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలే తమకు ముఖ్యమన్నారు.
గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించినట్లు రూబియో వెల్లడించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్- అమెరికా కలిసి నడుస్తాయన్నారు."భారత్, అమెరికా రెండూ ఉగ్రవాద బాధిత దేశాలే. ఈ రెండూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు. వ్యూహాత్మక భాగస్వాములు. భారత్‌లో పర్యటించడం గర్వంగా ఉంది" అని అమెరికా విదేశాంగ మంత్రి అన్నారు.
ప్రతి దేశంలో మూర్ఖులు ఉంటారు..
అమెరికా వలసదారులకు మిత్రదేశమని మార్కో రూబియో బలంగా చెప్పారు. అగ్రరాజ్యంలో భారతీయులపై వివక్ష చూపటాన్ని మూర్ఖుల చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రతి దేశంలో మూర్ఖులు ఉంటారని.. వారు దేశానికి ఉన్న విస్తృతమైన విధానాలకు ప్రాతినిధ్య వహించరని పేర్కొన్నారు. ఈ విషయంలో భారతీయుల ఆందోళనలను సీరియస్‌గా తీసుకొంటామని పేర్కొన్నారు. "వీటికి ఎలా స్పందించాలో అర్థం కావడంలేదు. కానీ, వీటిని తీవ్రంగా పరిగణిస్తాము" అని పేర్కొన్నారు. అమెరికా సమాజాన్ని , ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దడంలో భారతీయుల పాత్రను ఆయన కొనియాడారు. భారతీయులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు 20 బిలియన్ డాలర్ల వరకు సమకూర్చిన విషయాన్ని తాను అంగీకరిస్తానని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ అంకె ఇంకా పెరగాలని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.

# కాలినడకన తిరుమల చేరుకున్న రామ్మోహన్ నాయుడు దంపతులు



మొదటిపేజీ తరువాయి
తిరుమల: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు దంపతులు కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. కుమారుడు శివాన్ ఎర్రన్నాయుడి పుట్టువెంట్రుకల మొక్కు సందర్భంగా సతీమణి శ్రావ్యతో కలిసి శ్రీవారి దర్శనానికి వచ్చారు. అలిపిరి మెట్ల మార్గంలో ఉదయం 11 గంటలకు నడక ప్రారంభించిన రామ్మోహన్‌నాయుడు దంపతులు.. మధ్యాహ్నం 2 గంటలకు కొండపైకి చేరుకున్నారు. సతీమణితో కలిసి 1000మెట్లకు పైగా బొట్లు పెడుతూ రామ్మోహన్‌నాయుడు కొండపైకి వచ్చారు.
ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ నడకదారిలో వెళ్లే భక్తులకు తితిదే విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. తిరుమలలోని సదుపాయాలే కూటమి ప్రభుత్వ పనులకు ఉదాహరణ అని చెప్పారు. ఏపీలో సనాతన ధర్మవ్యాప్తికి, సంప్రదాయాల పరిరక్షణకు విశేష కృషి జరుగుతోందన్నారు. శ్రీవారిని రామ్మోహన్‌నాయుడు కుటుంబసభ్యులు సోమవారం దర్శించుకోనున్నారు.

# ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామని చెప్పారు. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45వేల కోట్లు చెల్లించామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు.
"తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దు. వర్షాలతో ధాన్యం తడిచినా కొనాల్సిందే. ఫీల్డ్‌లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయి.. వాటికి కొరత లేదు" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

# ప్రభుత్వ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం

మొదటిపేజీ తరువాయి
స్తంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ (సుడా), ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన ఛైర్మన్‌లుగా బాధ్యతలు చేపట్టిన పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖాదర్‌బాబాల అభినందన సభ ఆదివారం ఖమ్మం నగరంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంటే అదికాస్తా తమ కుటుంబానికే ప్రయోజనం చేకూరేలా కేసీఆర్ చేసుకున్నారని విమర్శించారు. మహిళలకు వడ్డీలేని రుణాలిస్తామని చెప్పిన భారాస ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందన్నారు. కాంగ్రెస్ కండువా వేసుకొని గెలిచిన నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, కందాళ ఉపేందర్‌రెడ్డి, హరిప్రియలు తమతో మాట్లాడుతూనే అప్పటి అధికార పార్టీలోకి చేరారన్నారు. ఉన్నత స్థానంలో ఉన్నవారు పార్టీలు మారారు తప్ప జెండాలు మోసే కార్యకర్తలెవరూ తమను వీడలేదన్నారు. వారందరికి ప్రస్తుతం పార్టీలో, ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 53 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించనున్నట్టు వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మక్కలు కొనుగోలు చేస్తున్నట్టు, రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతుల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు మంత్రిమండలి సమావేశాల్లో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని గుర్తుచేశారు. ఇదీ మన అభివృద్ధి అని ప్రతి ఒక్కరూ చెప్పుకొనేలా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్టు వివరించారు. మహిళా సంఘాలకు ఏటా రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, దీన్ని రూ.లక్ష కోట్ల వరకు పెంచుతామని భట్టి హామీ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,

- తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 24, 2026 :**





రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్– గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వల్భాపూర్‌లో విషాదం.. దివ్యాంగుడు మృతి

- ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం
- కుటుంబాన్ని వీధిన పడేసిన ఆర్థిక కష్టాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి
- పేదరికం.. అనారోగ్యం.. చివరకు విషాదం
- ఇద్దరు పిల్లలను అనాథలుగా చేసిన దుర్ఘటన



**ఎల్కతుర్తి, మే24 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో దివ్యాంగుడు మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన అంబాల మధు (35) భార్య, ఇద్దరు చిన్నపిల్లలు, వృద్ధ తల్లిదండ్రులతో కలిసి అత్యంత పేదరికంలో జీవనం సాగిస్తున్నాడు. స్థానిక హైస్కూల్ ఎదుట చిన్న కిరాణ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం, నేషనల్జ హైవే మరియు రైల్వే విస్తరణలో ఇల్లు స్థలం కోల్పోవడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కుటుంబ సభ్యుల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రి ఖర్చులు పెరగడంతో అప్పులబారిన పడినట్లు తెలిసింది. ఈ పరిస్థితులతో తీవ్ర మనస్తాపానికి గురైన మధు వారం రోజుల క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మధు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు కలిసి అంత్యక్రియలకు అవసరమైన సహాయం అందించి దహన సంస్కారాలు నిర్వహించారు. ప్రస్తుతం కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించడంతో పాటు నివాస స్థలం కల్పించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# క్యాంపెయిన్ 360 యాప్ పోస్టర్‌ను ఆవిష్కరించిన భూక్యా జాన్సన్ నాయక్

**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**



మే 24 ఖానాపూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఈరోజు ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని వారి క్యాంప్ కార్యాలయంలో క్యాంపెయిన్ 360 అప్లికేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా క్యాంపెయిన్ 360 అప్లికేషన్‌ను తమ తమ మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా ప్రతి రోజు సోషల్ మీడియాకు అవసరమైన వారి వారి సొంత పోస్టర్లు, వీడియోలు, మరియు పార్టీ కార్యక్రమాలకు సంబంధించి వివరాలు వినూత్న రీతిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత ప్రభాతవంతంగా తీసుకెళ్లేందుకు ఈ అప్లికేషన్ ఉపయోగపడుతుందని, ప్రతి కార్యకర్త తప్పకుండా యాప్‌ను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో కానాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వేం నరేందర్ రెడ్డికి అర్చక ఉద్యోగ జేఏసీ వినతి

# వేద ఆశీర్వచనంతో ఘన సత్కారం

- అర్చకుల సమస్యల పరిష్కారానికి ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలి
- వేం నరేందర్ రెడ్డికి అర్చక ఉద్యోగ జేఏసీ వినతి

**ఎల్కతుర్తి, మే 24(జనసముద్రం)**



హన్మకొండలోని డి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన అభినందన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడిగా, రాజ్యసభ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు వేం నరేందర్ రెడ్డికి వేద ఆశీర్వచనం చేసి పట్టు వస్త్రాలతో సత్కరించారు. అనంతరం రాష్ట్రంలోని అర్చక ఉద్యోగులు, ధూప దీప నైవేద్య అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఉన్న 16 వేల దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. 2007లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి అమలు చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తర్వాత ఆ చట్టం అమలులో లేకపోయిందని తెలిపారు.

ధార్మికవేత్తలతో ధార్మిక పరిషత్ ఏర్పాటు చేస్తే దేవాలయాల్లో ఆగమానుసారంగా పూజలు నిర్వహించడం, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, దేవాలయ భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని వేం నరేందర్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, యువజన నాయకుడు దేవర విష్ణువర్ధన్ రెడ్డి, తనుగుల రత్నాకర్, అనిల్ కుమార్, లంకా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా గిరిజన సమాఖ్య కన్వీనర్ గా బి.శ్రీను నాయక్

**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, మే 24;**


బి.శ్రీను నాయక్

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య పల్నాడు జిల్లా కమిటీ ని నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. పల్నాడు జిల్లా గిరిజన సమాఖ్య కన్వీనర్ గా బి.శ్రీను నాయక్ ను నియమించడం జరిగింది. 9 మందిని కమిటీ సభ్యులుగా తీసుకోవడం జరిగింది. వారిలో కోయా శీను, వాకుడావతు శివుడు నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, రమావతు సురేష్ నాయక్, కేతావతు రంగనాయకులు, వాకుడావతు నాగేశ్వరరావు, సి.హెచ్ నాగరాజు, లక్ష్మా నాయక్, భూక్య నరసింహ నాయక్ లు ఉన్నారు. ఈ నియామకం పై పలువురు గిరిజన నాయకులు, సిపిఐ జిల్లా నాయకులు, ఆయా ప్రజా సంఘాల నాయకులు హర్ష వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో కన్వీనర్ గా ప్రకటించినందుకు గిరిజన సమాఖ్య రాష్ట్ర కమిటీ నాయకులకు, సిపిఐ జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన సమాఖ్య బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గాల కమిటీలతోపాటు జిల్లా మహాసభ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి: నిమ్మల మనోహర్

**ఎల్కతుర్తి, మే 24(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా పుట్ట ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా మర్రి అమరేందర్, ఉపాధ్యక్షుడిగా మేకల రాజయ్య, సహాయ కార్యదర్శిగా వంగ రమేష్, కోశాధికారిగా జూపాక శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నిమ్మల మనోహర్‌కు తెలంగాణ ఉద్యమ నమస్కారాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ తొలి దశ 1969లో ప్రారంభమై దాదాపు 370 మంది త్యాగాలు చేశారని, రెండో దశ ఉద్యమం 2000 నుంచి 2014 వరకు కొనసాగి సుమారు 1200 మంది ఉద్యమకారులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అయితే ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో కేవలం 500 మందికే ప్రభుత్వ లబ్ధి చేకూరిందని, ఇంకా 700 నుంచి 800 కుటుంబాలు ఎలాంటి సహాయం పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో పాటలు, ధూమ్‌ధామ్ కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన వేలాది సాంస్కృతిక కళాకారుల్లో కేవలం 550 మందికే పెన్షన్లు అందుతున్నాయని, మిగతా కళాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యమ అమరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం, రూ.10 లక్షల ఆర్థిక సహాయం, పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, బస్సు పాస్, రైలు పాస్, హెల్త్ కార్డు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట ప్రతాప్, కార్యదర్శి అమరేందర్, ఉపాధ్యక్షుడు మేకల రాజయ్య, కార్యదర్శి రమేష్, కోశాధికారి జూపాక శ్రీనివాస్, మరి శ్రీనివాస్, కమలాబాయి, శ్రీలత, వజ్రమ్మ, విజ్జమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, మేకల రాజకుమారి, పల్లె సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ ఏర్పాటు

**ఉద్యమ స్ఫూర్తితో సేవలు అందిస్తాం : పుట్ట ప్రతాప్**

**ఎల్కతుర్తి మే 24(జనసముద్రం)**


అధ్యక్షులు పుట్ట ప్రతాప్

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా పుట్ట ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా మర్రి అమరేందర్, ఉపాధ్యక్షుడిగా మేకల రాజయ్య, సహాయ కార్యదర్శిగా వంగ రమేష్, కోశాధికారిగా జూపాక శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నిమ్మల మనోహర్‌కు తెలంగాణ ఉద్యమ నమస్కారాలు తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన పుట్ట ప్రతాప్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట ప్రతాప్, మండల కార్యదర్శి అమరేందర్, ఉపాధ్యక్షుడు మేకల రాజయ్య, కార్యదర్శి రమేష్, కోశాధికారి జూపాక శ్రీనివాస్‌తో పాటు మర్రి శ్రీనివాస్, కమలాబాయి, శ్రీలత, వజ్రమ్మ, విజ్జమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, మేకల రాజకుమారి, పల్లె సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# 439 సర్వే నంబర్ పంచరాయి భూములపై బాధితుల ర్యాలీ

- ఆక్రమణలు తొలగించి అసలైన లబ్ధిదారులకు భూములు ఇవ్వాలి
- 20 ఏళ్లుగా భూముల సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన
- అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ
- పాస్ పుస్తకాలు ఇచ్చినా భూములు చూపలేదంటూ బాధితుల ఆరోపణ

**ఎల్కతుర్తి, మే 24(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో 439 సర్వే నంబర్ పంచరాయి భూములకు సంబంధించిన సమస్యలపై భూ బాధితులు ర్యాలీ నిర్వహించారు. భూ బాధితులకు వెంటనే భూములు చూపించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన బాధితులు, సుమారు 20 సంవత్సరాల క్రితం పంచరాయి భూములకు పట్టాలు ఇచ్చి ప్రాథమిక పట్టాదారు సర్టిఫికెట్లు, పాస్ పుస్తకాలు అందజేశారని తెలిపారు. అయితే కొంతమందికి మాత్రమే భూములు చూపించారని, ఇంకా పలువురికి భూమి చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

భూములు చూపించకపోవడం వల్ల నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని, ప్రస్తుతం ఆ భూములు ఆక్రమణలకు గురై గుంటూరుపల్లి, అమ్మాపురం గ్రామాలకు చెందిన కొందరు సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణలను తొలగించి పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న దండపల్లి గ్రామ నివాసులకు భూములు కేటాయించాలని అధికారులను కోరారు. అనేకసార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో కామెర లక్ష్మణ్, గుంటి బతుకమ్మ, గడ్డం పూలమ్మ, గడ్డం సాంబయ్య, ఎబోయిన ముత్తయ్య, గడ్డం సత్తెమ్మ, జూపాక కొమురయ్య, ఎలికలి శోభ, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

- డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయి
- ఎక్కడైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- ---బి.ప్రభాకర్ రెడ్డి (సబ్ ఇన్స్పెక్టర్,ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్)
- గృహ సహాయకుల నమోదు మరియు వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి
- అన్ని ఇళ్ల యజమానులు తమ సహాయకుల వివరాలను పోలీస్ శాఖ వద్ద నమోదు చేసి సమాజ భద్రతకు సహకరించాలి
- ---ఎ. రాఘవేందర్ (సబ్ ఇన్స్పెక్టర్,ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్)

జనసముద్రం న్యూస్ / యాదాద్రి





**భువనగిరి ప్రతినిధి:**
మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ డివిజన్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 267వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా బి.ప్రభాకర్ రెడ్డి (సబ్ ఇన్స్పెక్టర్,ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్) మరియు ఎ.రాఘవేందర్ (సబ్ ఇన్స్పెక్టర్,ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ "విద్యను అభ్యసించండి,చైతన్యంతో పోరాడండి,సంఘటితంగా ముందుకు సాగండి" అనే సందేశాన్ని ఆచరణలో పెట్టాలని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,డ్రగ్స్‌కు దూరంగా ఉండి సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎ.రాఘవేందర్ (సబ్ ఇన్స్పెక్టర్, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్) మాట్లాడుతూ గృహ సహాయకుల (డొమెస్టిక్ హెల్పర్స్) నమోదు మరియు వెరిఫికేషన్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అన్ని ఇళ్ల యజమానులు తమ సహాయకులను తప్పనిసరిగా నమోదు చేసి వెరిఫై చేయించుకోవాలని తెలిపారు. అలాగే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఎస్సీ,ఎస్టీల కోసమే కాకుండా భారతదేశంలోని ప్రతి పౌరుడి హక్కులు, సమానత్వం కోసం పోరాడారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడు లబ్ధి పొందుతున్నారని యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎం.అరుణ్ కుమార్. ఈ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బందారి రాందాస్ (అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్లుఎస్ కాలనీ),వూట్కూరి అశోక్ గౌడ్,ఈరిటం శ్రీనివాస్(అంబేద్కర్ యువజన సంఘం జనరల్ సెక్రటరీ),కె నర్సింగ్ రావు,కడప బిక్షపతి(వైస్ ప్రెసిడెంట్,అంబేద్కర్ యువజన సంఘం),నర్సింగ్ రావు(ప్రెసిడెంట్,వడ్డెర సంఘం, ఘట్‌కేసర్), కె మహిపాల్, బాలానగరం సురేశ్ గౌడ్,ఈ జగదీష్,ఎం రాజు, మహేష్, యెల్లేష్,ఎస్ కృష్ణం రాజు,సి. నిఖిల్,సి. ఉపేందర్, ప్రవీణ్, అఖిల్, అనిల్, లక్ష్మణ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ తన యొక్క జ్ఞానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు

- నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

---వార్డు సభ్యులు కడెం అశోక్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 48వ వారం జజనమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 12వ వార్డు సభ్యులు కడెం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జజనమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని,నేటీ యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అంబేద్కర్ తన యొక్క జాజనంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు. నేటి యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ప్రజలందరూ ఈ జాజనమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు సభ్యులు కాడిగళ్ల బాబురావు,కొండమడుగు గ్రామ ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్,కొండమడుగు గ్రామ వార్డు సభ్యులు దొడ్డి అఖిల రమేష్,కనకబోయిన కిషోర్,మంద భాస్కర్,బొడ్డు రజిత భాస్కర్,కడెం సంపూర్ణ కిరణ్,మాజీ సర్పంచ్ శివగళ్ల ఇస్తారి,మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్,మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్లు జల్లి అంజయ్య,భూషపాక మల్లేష్,గ్రామ పెద్దలు కడెం పాల మల్లయ్య,ఎరుకలి భిక్షపతి గౌడ్,కడెం జంగయ్య,కడెం నర్సింహ్మ,కడెం సాయిలు,కొత్తపల్లి త్రిమూర్తులు,కడెం కృష్ణ కుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులు మంద ఉప్పలయ్య,మంద అశోక్,కొంగల నర్సింగ్ రావ్,శివగళ్ల గాలయ్య,చిన్నగళ్ల రాము,బత్తుల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త వల్లెపు యోహాన్ కుటుంబానికి 40 వేలు ఆర్థిక సహాయం

**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, మే 24 ;**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో టీడీపీ కార్యకర్త వల్లెపు యోహాన్ అనారోగ్యంతో మృతి చెందడంతో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు వారి కుటుంబానికి 40,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, టిడిపి కార్యకర్త అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మి నారాయణ , మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము , టౌన్ టిడిపి అధ్యక్షులు బొమ్మన శేషగిరి, టిడిపి సీనియర్ నాయకులు మునుగోటి సత్యం, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఎస్పీఆర్ కృష్ణ, బాల వెంకటేశ్వర్లు ,మహాంకాళి శ్రీను, వల్లెపు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన రహదారిపై డివైడర్ పనుల పరిశీలన

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**






మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ డివిజన్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన రహదారి పై డివైడర్ పనులను పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు చాలా వేగంగా పూర్తి చేయాలనీ అక్కడ అధికారులను కోరడం జరిగింది అని,ఇప్పటికే ప్రజలకు చాలా ఇబంధులు కలిగినవి అని కావున ప్రజల ఇబందుల దృష్టిలో పెట్టుకొని పనులు పూర్తి చేయాలనీ,అదేవిధంగా అక్కడ ఉన్న కొంత షాప్ వల్లకి ఎదుట డివైడర్ గ్యాప్ వచ్చేలా నిర్మాణం చేయాలని వారు కోరాగా వారి కోరిక మేరకు అధికారులను కోరడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మాజీ వార్డు సభ్యులు రహీం,అధికారులు,స్థానిక వ్యాపారాలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని రాయరావుపేట గ్రామంలో ఇటీవల మరణించిన కలకొండ విజయలక్ష్మి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000/- ఆర్థిక సాయం అందజేసిన బీబీనగర్ మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చినాల వెంకటేష్ యాదవ్,గ్రామశాఖ అధ్యక్షులు నాశబోయిన సాయి ముదిరాజ్,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు యర్కల సుమన్ గౌడ్,1 వ వార్డ్ సభ్యులు పాండల వేదన శ్రీహరి గౌడ్,ఉపాధ్యక్షులు రొంపి బాబు,చినాల నరసింహ యాదవ్,కోట్ల పెంటేష్,మహేష్ యాదవ్,పరమేష్,సంజీవ్,ముసిరిగాని రాజు మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వరూప, హర్ష పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కేశవరెడ్డి

**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, మే 24;**



మాచర్ల పట్టణంలోని యానాధుల కాలనీ నందు జరిగిన స్వరూప, హర్ష పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ లింగయ్య గారిని పరామర్శించిన యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల మల్లయ్య

**జనసముద్రం న్యూస్ మే 24 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**



కొద్ది రోజుల క్రితం మన సర్పంచ్ గవిని లింగయ్య గారికి కాలు విరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ కౌన్సిలర్ నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లయ్య యాదవ్ గారు , మాజీ కౌన్సిలర్ శ్రీ శంబయ్య యాదవ్ గారు,శ్రీ నాగరాజు గారు,శ్రీ నాగరాజు గారు, ఈరోజు ఉదయం సర్పంచ్ శ్రీ గవిని లింగస్వామి గారి నివాసానికి విచ్చేసినారుఅలాగే వారితో పాటు, శ్రీ దుగ్గి నరసింహారావు గారు, శ్రీ ఎల్లవుల గురుమూర్తి గారు, శ్రీ ముక్కెర్ల మట్టయ్య గారు, నాగరాజు జక్కుల జయరాం గారు కూడా విచ్చేసి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పంచాయతీ నిధుల అక్రమాలపై విచారణ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 24:**
ఒంటిమిట్ట గ్రామ పంచాయతీలో 14, 15వ ఆర్థిక సంఘం నిధుల విని యోగంలో జరిగిన అక్రమాలపై స్వర్ణగ్రామ, స్వర్ణ వార్డు జిల్లా అధికారిణి మైథిలి విచారించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఒంటిమిట్ట పంచాయ తీ కార్యదర్శిగా పనిచేసిన సుధాకర్ ను పనుల బిల్లులు చెల్లింపులపై అడిగి తెలుసుకున్నారు. గత పది సంవత్స రాల్లో జరిగిన పనులు బిల్లులపై ఆమె విచారణ చేశారు

మైథిలి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ను సిబ్బందిని విచారించామన్నారు .ఎంత మొత్తం లో అవినీతి జరిగింది అనేది పూర్తి స్థాయి లో విచారణ చేసి ఉన్నత అధికారులకు నివేదికను అందజేస్తామన్నారు డీఎల్పీవో విజయ్కుమార్, ఏవో విశ్వనాథ్ రెడ్డి, ఎంపీడీవో సుజాతమ్మ పాల్గొన్నారు.

## శ్రీ మల్లన్న పండుగకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవల్లి గ్రామంలో జరగుతున్న శ్రీ మల్లన్న పండుగ కార్యక్రమానికి హజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల్ల శ్యామ్ గౌడ్. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పింఛను దరఖాస్తులు స్వీకరిస్తున్న నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య,

**మొయినాబాద్ జనసముద్రం న్యూస్ మే 24 రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి.**





నక్కపల్లి గ్రామపంచాయతీ సవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటన చేయడంతో గ్రామస్తులకు ఇబ్బందులు కాకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలోనే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పింఛను దరఖాస్తులు స్వీకరిస్తున్న నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ తదితరులు, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 8 సంవత్సరాల నిరీక్షణ తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఎంతో సహాయం కారంగా పింఛన్లు ఉపయోగపడతాయని సర్పంచ్ ఉప సర్పంచ్ అన్నారు , అప్పుడు ఇప్పుడు ఎల్లప్పుడు నిరుపేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు రేషన్ కార్డులు అందాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామం లోని వృద్ధులు వితంతు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దరఖాస్తులు అందజేశారు

## మదనపల్లెలో విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 24 మే :-**



అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె లో విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆదివారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందాడు. భర్త మరణ వార్త తెలియగానే ఆస్పత్రికి చేరుకున్న భార్య భర్త విగజీవిగా ఉండటం చూసి గుండెలవిసేలా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. ఆమెను ఓదార్చడం ఎవరితరం కాలేదు.

# టీచర్ పోస్టుల భర్తీలో అంతులేని అవినీతి.

- డీఎస్సీ--2025పై సీబీఐ దర్యాప్తు జరపాలి.
- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్.

**నెల్లూరు, మే 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరులోని వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి.డీఎస్సీ--2025 నిర్వహణలో అనేక అక్రమాలు ప్రచారంలో పలు ఆడియో క్లిప్పింగ్స్ ఒక్కో టీచర్ పోస్ట్ రూ.15 లక్షలకు అమ్మారని తేలింది వాటన్నింటికీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని,తేల్చి చెప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి.బీఎడ్, టెట్ రాయకుండానే స్పోర్ట్స్ కోటా భర్తీ

అది నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన మంత్రి లోకేష్ 3.50 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో ఆటలు

:ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆక్షేపణ,అధికారం చేపట్టగానే తొలి సంతకం అంటూ ఆర్భాటంగా ప్రచారం చేసి, ముందుగా ప్రకటించిన పోస్టుల కంటే చాలా తగ్గించి టీచర్ పోస్టులు భర్తీ చేసిన డీఎస్సీ--2025 నిర్వహణలో అడుగడుగునా దారుణ అక్రమాలు చోటు చేసుకున్నాయని వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. డీఎస్సీ--2025పై సీబీఐ దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆ పరీక్ష నిర్వహణపై అనేక ఆడియో క్లిపింగ్స్ ప్రచారంలో ఉండగా, ఒక్కో టీచర్ పోస్టును రూ.15 లక్షలకు అమ్ముకున్నట్లు తేలిందని వెల్లడించారు.వాటన్నింటికీ చంద్రబాబు ప్రభుత్వం సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. దాదాపు 3.5 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో చంద్రబాబు ప్రభుత్వం ఆటలాడుకుందని,మంత్రి నారా లోకేష్ మొత్తం విద్యా శాఖను భ్రష్టు పట్టించారని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు.ప్రెస్‌మీట్‌లో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.అడుగడుగునా అక్రమాలు:టీచర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ--2025లో నోటిఫికేషన్ జారీ మొదలు, జాయింట్ డైరెక్టర్ నియామకం, ప్రశ్నపత్రం తయారీ, మెరిట్ లిస్ట్ విడుదల, సర్టిఫికెట్ల వెరిఫికేషన్,ఆ తర్వాత ఆఫర్ లెటర్ల వరకు అడుగడుగునా అక్రమాలు. దారుణాలు చోటు చేసుకున్నాయి.మెరిట్ ఆధారంగా కాకుండా మనీ ఆధారంగా టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు ఆధారాలతో సహా భారీ కుంభకోణం వెలుగు చూసింది.ఇంకా బీఎడ్,టెట్ రాయకుండానే స్పోర్ట్స్ కోటా భర్తీ చేయడం నిబంధనలకు విరుద్ధం. ఆ విధంగా చంద్రబాబు ప్రభుత్వం అర్హులైన అభ్యర్థులెందరికో తీవ్ర అన్యాయం చేసింది.

మెరిట్ లిస్ట్ విడుదలపై అనుమానాలు:

డీఎస్సీ నిర్వహణకు అడిషినల్ డైరెక్టర్ (ఏడీ) స్థాయి అధికారిని కన్వీనర్‌గా నియమించాల్సి ఉంటుంది. కానీ డీఎస్సీ--2025 కన్వీనర్‌గా జాయింట్ డైరెక్టర్ స్థాయిలో ఉన్న కృష్ణారెడ్డిని నియమించారు.డీఎస్సీలో నోటిఫికేషన్ జారీ, ప్రశ్నపత్రం తయారీ నుంచి చివరకు అభ్యర్థుల ఎంపిక వరకు అన్నీ ఎస్సీఈఆర్టీ పరిధిలోనే జరుగుతాయి.ఆ ఎస్సీఈఆర్టీకి డైరెక్టర్‌గా కృష్ణారెడ్డి ఉన్నారు. ఆయననే డీఎస్సీ--2025 కన్వీనర్‌గా నియమించారు.అక్కణ్నుంచే మొత్తం ప్రక్రియలో అక్రమాల పర్వం మొదలైంది.మొదటి మెరిట్ లిస్ట్ ప్రకటించిన తర్వాత దాన్ని వెబ్‌సైట్ నుంచి తొలగించి మరో లిస్ట్ పెట్టారు. మొదటి ర్యాంకు లేకుండా ఆ లిస్ట్ విడుదల చేయడం చర్చనీయాంశమైంది. దీంతో ఆ లిస్ట్ కూడా వెబ్‌సైట్ నుంచి తొలగించారు. అభ్యర్థులకు నేరుగా కాల్ లెటర్స్ పంపించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కి రావాలని కోరారు. ఎస్సీఈఆర్టీలో నవీన్ అనే వ్యక్తి ఔట్ సోర్సింగ్‌లో సిస్టం ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. అతను డీఎస్సీ--2025కు సంబంధించిన అన్ని వ్యవహారాల్లో చురుగ్గా వ్యవహరించాడు. చివరికి అతను కూడా డీఎస్సీ పరీక్ష రాస్తే మొదటి ర్యాంకు రావడంతో అసలు విషయం బయటపడింది. దీంతో ఫస్ట్ లిస్టు నుంచి అతడి పేరును తీసేసి రెండో లిస్ట్ ప్రకటించారు. కానీ ఆ నవీన్ ద్వారా చాలా మందికి ప్రశ్నలు లీకైనట్లు తెలుసుకుని రెండో లిస్టును కూడా వెబ్‌సైట్ నుంచి తొలగించి అభ్యర్థులకు నేరుగా మెసేజ్‌లు పెట్టి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి పిలిచారు.మెరిట్ లిస్ట్ నుంచి తన పేరు తొలగించడంతో ఫస్ట్ ర్యాంకు తెచ్చుకున్న నవీన్ కోర్టును ఆశ్రయించాడు. అయినా కోర్టును పక్క దారి పట్టించి డీఎస్సీ నియామకాలను హడావుడిగా పూర్తి చేశారు. ఫస్ట్ ర్యాంకర్‌కి ఉద్యోగం ఎందుకివ్వలేదు:

డీఎస్సీ--2025 నిర్వహణలో ఏ తప్పూ జరగకపోతే ఫస్ట్ ర్యాంక్ వచ్చిన నవీన్ పేరుని తీసేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆయనకు ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదు? తప్పు జరిగిందని నిర్ధారణకు వచ్చినప్పుడు అతడి ద్వారా పరీక్ష పేపర్ ఎంతమందికి చేరిందో విచారణ చేసే బాధ్యత ప్రభుత్వానిది కాదా? టీడీపీ కూటమి ప్రభుత్వం చేసిన తప్పులు, అవినీతి వల్ల దాదాపు 3.5 లక్షల మంది అభ్యర్థులకు నష్టం జరిగింది.మొత్తం ఎన్ని పోస్టులున్నాయో సరిగ్గా అంత మందికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ పేరుతో కాల్ లెటర్లు పంపించారు. అందరి సర్టిఫికెట్లను వెరిఫై చేసి కొందరికి మాత్రం ఉద్దేశపూర్వకంగా ఉద్యోగాలు ఇవ్వకుండా ఆపేశారు. దీనిపై అభ్యర్థులు నిలదీస్తే స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేసినట్టు చెప్పారు. తన వారికి ఉద్యోగాలు ఇప్పించుకోవడానికే ప్రభుత్వం ఈ కుట్ర చేసింది.

బీఎడ్, టెట్ లేకుండా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు:

టీచర్‌గా ఉద్యోగం సాధించాలంటే ఆ అభ్యర్థి ఖచ్చితంగా బీఎడ్, లేదా డీఎడ్ చదివి ఉండాలి. దీంతోపాటు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం టెట్ ఖచ్చితంగా క్వాలిఫై అయి ఉండాలి. ఇవన్నీ లేకుండానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలివ్వడం విస్మయానికి గురి చేస్తోంది. చివరకు ఉద్యోగులే దళారులుగా మారి వాట్సాప్ కాల్ ద్వారా అభ్యర్థులను టీచర్ ఉద్యోగం కోసం రూ.15 లక్షలు డిమాండ్ చేసిన ఆడియోలు వైరల్‌గా మారాయి. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పి తీరాలి. సమాజంలో టీచర్ వృత్తిని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. అలాంటి దానికి కూడా అవినీతి మకిలి అంటించారు.

లోపభూయిష్టంగా అభ్యర్థుల ఎంపిక:

సెలక్షన్ ప్రాసెస్ సైతం అత్యంత లోపభూయిష్టంగా జరిగింది. అభ్యర్థులు అప్లికేషన్‌లో పోస్టులు ఎంపిక చేసుకుని వాటికి పరీక్షలు రాసి క్వాలిఫై అయినప్పటికీ నచ్చిన వాటిలో జాయిన్ అయ్యే స్వేచ్ఛ లేకుండా చేశారు.మొదట ఏ పరీక్ష రాస్తే అదే ఇస్తామని చెప్పడం దుర్మార్గం.అడుగడుగునా అక్రమాలు,అవినీతి, అన్యాయాలతో టీచర్ అభ్యర్థుల గొంతు కోశారు. ఇప్పటికీ ఎన్నో కోర్టు కేసులు కొనసాగుతున్నాయి.చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితో అభ్యర్థులందర్నీఅమరావతికి పిలిపించి సాయంత్రం వరకు కూర్చోబెట్టి మీటింగ్ పేరుతో హడావుడి చేశాడు.ఆరోజు గర్భిణులు, బాలింతలు,ఇతర మహిళలు ఎంతో నరకం చూశారు. డీఎస్సీ నిర్వహణపై సీబీఐ విచారణ చేయాలని వైయస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది. డీఎస్సీ ద్వారా నష్టపోయిన అభ్యర్థులందరికీ వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక న్యాయం చేస్తాం.

వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో టీచర్ పోస్టుల భర్తీ:

గతంలో 1998 డీఎస్సీ ద్వారా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందుకోలేకపోయిన వారితో పాటు, 2008, 2018 డీఎస్సీలలో మిగిలిపోయిన అందరికీ కలిపి 2019లో జగన్‌గారు సీఎం అయ్యాక, మొత్తం 6954 మందికి టీచర్ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కేజీబీవీ పోస్టులతో 2019 స్పెషల్ డీఎస్సీతో పాటు, 2024 లో 6100 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే టీడీపీ కోర్టుకెళ్లి ఆపేయించింది.2014 -19 మధ్య చంద్రబాబు కేవలం 10 వేల పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వగా, జగన్‌గారు తన హయాంలో 21,108 టీచర్ పోస్టులు భర్తీ చేశారని, అది జగన్‌గారి గొప్పతనమని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు.

# సివిల్ సప్లైస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు.

- హోటళ్లు, రెస్టారెంట్లలో ముమ్మర తనిఖీలు.
- నాణ్యత ప్రమాణాలు పాటించాలి.
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.
- నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, వంట సామాగ్రి పరిశీలన.

**నెల్లూరు, మే 24, జనసముద్రం జిల్లా ప్రతిని ది.**

ప్రజాఫిర్యాదుల పరిష్కర వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా పరిధిలో గూడూరు పట్టణ, నేషనల్ హైవే వెంబడి హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తూకాలు మరియు కొలతల ఖచ్చితత్వం, కమర్షియల్ గ్యాస్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సివిల్ సప్లైస్ శాఖ మరియు లీగల్ మెట్రాలజీ శాఖ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించబడినవి.

ఈ సంయుక్త తనిఖీలలో హోటళ్లు మరియు రెస్టారెంట్లలో ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, గడువు తేదీలు, నిల్వ విధానాలు, వంటశాలల పరిశుభ్రత, త్రాగునీటి సదుపాయాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. అలాగే వినియోగదారులకు అందజేస్తున్న ఆహార పదార్థాలు ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు.

సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేశారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు వాడుతున్న ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు మరియు కొలత పరికరాల ఖచ్చితత్వాన్ని పరిశీలించి, సంబంధిత ధృవీకరణ ముద్రలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించి , అందులో ముద్రలేని కటాలను గుర్తించి కేసులను నమోదు చేశారు.

తనిఖీల సందర్భంగా పలు సంస్థలలో లైసెన్సులు, నమోదు ధృవపత్రాలు, ముడి పదార్థాల కొనుగోలు బిల్లులు మరియు నిర్వహణ రికార్డులను పరిశీలించారు. లోపాలు గుర్తించిన చోట్ల సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక హోటల్ నందు వంటగది నందు ఎక్స్పైరీ కాబడిన ప్యాకెట్లను గుర్తించి కేసు నమోదు చేసినారు. విద్యానగర్ సర్కిల్ నేషనల్ హైవే నందు



కల హోటళ్ల నందు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులలోఆహార పదార్థములను ఉంచి ఫ్రిజ్ లలో నిల్వచేయరాదని ఆదేశించారు. ఫ్రిడ్జ్ లలో నిల్వవుంచిన మాంసాహారమును 15 కేజీ లను ధ్వంసము చేయడం జరిగింది . వివిధ దాబాలు రెస్టారెంట్లలో వంట గదులు అపరిశుభ్రముగా ఉండటం గుర్తించి ఒక రెస్టారెంట్ నకు ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీచేసినారు.ముఖ్యముగా వంట గదులలో ఫ్లోరింగ్, సీలింగ్, గోడలు పరిశుభ్రముగా ఉండునట్లు ఆదేశించారు. ప్రతి దినము హోటల్ నందు వ్యాపారము ముగిసిన పిదప, హోటల్ ఇంచార్జ్ తమ సిబ్బంది చేత వంటగది, డైనింగ్ ఏరియా మరియు పరిసరాలను పూర్తిగాశుభ్రపరచుకోవలసినదిగా ఆదేశించడమైనది. అదే విధముగా ప్రభుత్వం వారిచే ఆమోదించబడిన గుర్తింపు పొందిన పెస్ట్ కంట్రోల్ సంస్థల చేత వారానికి ఒక సారి పూర్తి స్థాయిలో తమ హోటల్ ప్రాంగణము మొత్తం పెస్ట్ కంట్రోల్ చేయించవలసిన

దిగా ఆదేశించడమైనది.

ప్రతి దినము వంటశాలలు శుభ్రముగా ఈగలు, ఎలుకలు, పురుగులు వంట ప్రదేశములో లేకుండా చూసుకోవాలి. లైసెన్స్ ఉన్న పెస్ట్ కంట్రోల్ సేవల్ని ఉపయోగించాలి మరియు రికార్డు మెయింటైన్ చేయాలి.ఆహార ప్రాంగణము మరియు రూపకల్పన :

ఆహార తయారీ ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ధూళి, చెత్త మొదలైనవాటిని తొలగించిన స్థితిలో ఉండాలి. నేలలు, గోడలు మరియు పైకప్పులు శుభ్రంగా మరియు హైజీనిక్‌గా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సదుపాయము సక్రమముగా ఉండాలి, ఫ్లై క్యాచర్స్, నెట్లు, డోర్ క్లోజర్స్ ఏర్పాటు చేయాలి.పరికరాలు మరియు కంటైనర్లు:

పరికరాలు తుప్పు లేకుండా, నాన్‌టాక్సిక్, శుభ్రపరచదగినవి మరియు ఫుడ్ గ్రేడ్ మెటీరియల్‌తో తయారైనవిగా ఉండాలి. వంట పరికరాలను శుభ్రంగా ఉంచాలి.నీటి సరఫరా:

కేవలం శుభ్రమైన మరియు తాగదగిన నీరు మాత్రమే ఆహార తయారీకి మరియు తాగడానికి వాడాలి.

ఆహార తయారీ:

ఆహారం శుభ్రమైన మరియు హైజీనిక్ పరిస్థితుల్లో మాత్రమే తయారుచేయాలి. భద్రతతో కూడిన ముడి పదార్థాలు మాత్రమే వాడాలి. ఆహారం కలుషితానికి గురికాకుండా కాపాడాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి.

ఆహార నిల్వ,ముడి ఆహార పదార్థాలు మరియు వండిన ఆహారాన్ని వేర్వేరుగా ఉంచాలి. నిల్వ ప్రదేశం శుభ్రంగా, పొడిగా మరియు పురుగుల నుంచి రక్షణ కలిగినదిగా ఉండాలి. మూత ఉన్న పాత్రలలో ఆహారం నిల్వ ఉంచాలి. వేడి పదార్థాలను తయారు చేసిన పిదప 60 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత తక్కువ కాకుండా వినియోగదారులకు వడ్డించాలి. దీనికిగాను తగిన ఏర్పాట్లను చేసుకోవాలి. చల్లని ఆహార ప్రదార్థములను తగు శీతలీకరణ ఉష్ణోగ్రతలో వినియోగదారులకు అందించాలి.

సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత:ఆహార కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి. శుభ్రమైన యూనిఫామ్, గ్లోవ్స్, తలకప్పు ధరించాలి మరియు సబ్బుతో చేతులు కడుకునే సదుపాయాన్ని కల్పించాలి.వ్యర్థాల పారవేత:

మూత కలిగిన డస్ట్ బిన్స్ మాత్రమే ఉపయోగించాలి. చెత్తను క్రమం తప్పకుండా మరియు సురక్షితంగా పారవేయాలి.

రికార్డుల నిర్వహణ:ముడి పదార్థాలు, సరఫరాదారులు, శుభ్రపరిచే షెడ్యూల్స్ వంటి విషయాల రికార్డులు నిర్వహించాలి.

లైసెన్స్ ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ ను హోటల్ నందు స్పష్టంగా ప్రదర్శించాలి. సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ శిక్షణ అందించాలి. వినియోగదారుల ఫిర్యాదుల పుస్తకము ఉంచాలి మరియు స్పందించాలి.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. ఆహార భద్రత, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఇటువంటి సంయుక్త తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు నాణ్యతలేని లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. లీగల్ మెట్రాలజీ తరపున లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమాదేవి రెండు రెస్టారెంట్ లపై కాటాలకు ముద్రలు లేవని రెండు కేసులు నమోదు చేసినారు.

ఈ తనిఖీలలో ఆహార భద్రత శాఖ తరపున అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వర రావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ యన్ . మద్దులేటి, తూనికలు కొలతల శాఖ తరపున లీగల్ మెట్రోలాజి ఇన్స్పెక్టర్ రమాదేవి,సివిల్ సప్లయిస్ శాఖ తరపున లక్ష్మి నారాయణ రెడ్డి,ఏ. యస్. ఓ పాల్గొన్నారు..

# డిండిలో 1994-95 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జనసముద్రం న్యూస్ మే 24: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 -95 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని స్థానిక వివిఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని,ఒకరికొకరు అభినందనలు తెలియపరచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో తాము పొందిన అనుభూతిని వెలిబుచ్చారు.ప్రస్తుతం వారు స్థిరపడిన ఉద్యోగ,వ్యాపార, ఇతర రంగాలలో తమ బాధ్యతలను గుర్తు



చేసుకున్నారు.ఉపాధ్యాయులు తమకు అందించిన ఉత్తమ విద్య,క్రమశిక్షణతో తాము ఈనాడు ఈ స్థాయిలో ఉన్నందుకు గర్వపడుతున్నామని,గురువుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అలనాటి గురువులు ఎం రఘుమారెడ్డి,వి జంగారెడ్డి,వి శేఖర్ రెడ్డి,ప్రసాదులు మాట్లాడుతూ సమాజంలో ఉత్తమ పౌరులుగా వ్యవహరించాలని,తాము చదువుకున్న పాఠశాలకు,తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తగు సూచనలిచ్చారు.తమ తల్లిదండ్రులకు ఉత్తమ సేవలు అందించాలని,తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పేర్కొన్నారు.తదుపరి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మురళీమోహన్,మదన్మోహన్, సురేష్, తిరుపతయ్య, యాదయ్య,శ్రీపతిరావు , జంగయ్య, వెంకటేష్ ,లక్ష్మీపతి ,శేఖర్, కాసుల శ్రీనివాస్,రాజు, వెంకటేశ్వర్లు,ఎన్ శ్రీను,రేణుక, తిరుపతమ్మ ,పద్మ,ఆసియా, యాదమ్మ ,శ్యామల,గౌసియా, అరుణ,అమృత తదితరులు పాల్గొన్నారు.

# దామిశెట్టి సుభాషిణికి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్

**నెల్లూరు, మే 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి**



నెల్లూరు న్యాయస్థానంలో వాదనలు వినిపిస్తూనే, పరిశోధన గ్రంథంతో విశ్వవిద్యాలయంలోనూతన సత్తా చాటారు నెల్లూరు జిల్లా కావలి కి చెందిన న్యాయవాది దామిశెట్టి సుభాషిణి. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ అందుకుని, నెల్లూరు బార్ అసోసియేషన్‌లో పీహెచ్‌డీ సాధించిన తొలి మహిళా న్యాయవాదిగా చరిత్ర సృష్టించారు.

ప్రొఫెసర్ టి. సీతా కుమారి మార్గదర్శకత్వంలో గూడ్స్ అండ్ సర్వీసెస్ ఏట్యాక్స్ (జీఎస్టీ) ఇన్ ఇండియా -- ఎ క్రిటికల్ అనాలిసిస్ అనే అంశంపై సుభాషిణి పరిశోధన చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్న జీఎస్టీ విధానంలోని లోటుపాట్లు, న్యాయపరమైన చిక్కులు, సంస్కరణల అవసరాన్ని తన థీసిస్‌లో లోతుగా విశ్లేషించారు. వైవా-వోస్‌ను విజయవంతంగా పూర్తి చేయడంతో విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసింది.

ఈ ఘనతను తన తండ్రి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ దామిశెట్టి శ్రీనివాస నాయుడు కి అంకితం చేస్తున్నట్లు సుభాషిణి భావోద్వేగంతో ప్రకటించారు. నాన్న కలను నిజం చేశాను. వృత్తి బాధ్యతలతో పాటు పరిశోధన కొనసాగించడం సవాలే అయినా, ఆయన ఇచ్చిన ధైర్యమే నన్ను ముందుకు నడిపింది అని ఆమె తెలిపారు.

కోర్టు వాదనలు, క్లయింట్ కేసుల మధ్య సమయం కేటాయించి పీహెచ్‌డీ పూర్తి చేయడం యువ న్యాయవాదులకు, ముఖ్యంగా మహిళా లాయర్లకు కొత్త దారి చూపిస్తోంది. న్యాయ వృత్తిలో మహిళల భాగస్వామ్యానికి ఇది ఒక మైలురాయి. జీఎస్టీపై ఆమె చేసిన విమర్శనాత్మక అధ్యయనం భవిష్యత్‌లో విధాన నిర్ణేతలకు, న్యాయ విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

ఈ సంద్భం ను పురస్కరించుకొని వారి సోదరులు డి బి యస్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మెన్ సురేష్ బాబు, సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు , కళాశాల ప్రిన్సిపాల్ టి వి రావు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ప్రశాంతంగా వెదుళ్ళమ్మ జాతర నిర్వహించుకోవాలి : డిఎస్పి జీవన





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 23/ జనసముద్రం న్యూస్ :**

మండలంలోని చిన్న కొండెపూడి గ్రామ దేవత శ్రీ వెదుళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా నార్త్ జోన్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ డిఎస్పి జీవన మాట్లాడుతూ 30 ఏళ్ల తర్వాత జరుగుతున్న వెదుళ్ళమ్మ జాతర సందర్భంగా కమిటీ సభ్యులు పోలీస్ వారికి సహకరించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ప్రశాంతంగా అమ్మవారి జాతర ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. అలాగే సీఐ మూర్తి మాట్లాడుతూ భక్తుల రద్దీ దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు, రహదారులకు ఇబ్బంది లేకుండా నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా వాహనాలను నిలుపుదల చేసుకునే విధంగా పలు సూచనలు చేశారు. సీతానగరం ఎస్సై బి వినయ్ ప్రతాప్ మాట్లాడుతూ ఆలయం ఎదురుగా ఉన్న చెరువుకు వీలైనంతవరకు మెస్సులు ఏర్పాటు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరను నిర్వహించుకోవాలని, కీలకంగా మే 29,30,31 తేదీలలో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని భద్రత ఏర్పాటును పోలీసు శాఖ నుండి ఇవ్వడం జరుగుతుందని దానికి కమిటీ సభ్యులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రజకులపేటలో స్నేహితుల దినోత్సవ వేడుక

**మొగల్తూరు మే 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామం రజకుల వారి పేటలో ఆదివారం అంతర్జాతీయ సోదరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పేరుపాలెం శ్రీనివాస్ పేరుపాలెం సాయిబాబా పేరుపాలెం జానకిరామ్ సోదరులు వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. అమ్మ ప్రేమను నాన్న బాధ్యతను కలిపి పంచే అద్భుతమైన బంధం అన్నదమ్ముల బంధం అని వారు పేర్కొన్నారు. అనుబంధాన్ని పెంచే ప్రతి అన్నకు ప్రతి తమ్ముడుకు ఉన్న ప్రేమ అనురాగం రక్షణ సపోర్టు వంటి అంశాలు ప్రధానమైనవి అని వారు పేర్కొన్నారు. ప్రతి ఏట మే 24వ తేదీ జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కీ.శే. దేపట్ల జయరామిరెడ్డి కీ.శే. దేపట్ల లక్ష్మీ నరసమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రత్యేక అన్నదానం

**కీ.శే. దేపట్ల జయరామిరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా**
**కీ.శే. దేపట్ల లక్ష్మి నరసమ్మ 20వ వర్ధంతి సందర్భంగా**

**రైల్వే కోడూరు న్యూస్ మే 24**



రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లె గ్రామ వాస్తవ్యులు కీ.శేషులు దేపట్ల. జయరామిరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా కీర్తిశేషులు దేపట్ల లక్ష్మీ నరసమ్మ 20వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం ప్రత్యేకమైన అద్భుతమైన అన్నసంతర్పణం అన్నదానం ఓబులవారి పల్లి మండలం ముక్కా వారి పల్లె గ్రామ వాస్తవ్యులు వారి కుమార్తెలు రమాదేవి, సురేఖ మరియు అల్లుళ్ళు అమరనాథ్ రెడ్డి, రాజారెడ్డి, మరియు మనవరాళ్లు, మనవళ్లు, మధుర, ప్రణయ, హిమనీష్ రెడ్డి, వైభవ్ రెడ్డి అందరూ కలిసి

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు అద్భుతమైన ప్రత్యేకమైన అన్నదానం జరిపిస్తున్నారని ఆశ్రమం బృందం ప్రత్యేకంగా తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు

# గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం: ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

రంగన్నగూడెంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.1.32 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులకు ప్రారంభం

సింగన్నగూడెం, రంగన్నగూడెం గ్రామాల అభివృద్ధికి రూ.5.66 కోట్ల నిధుల కేటాయించాం : యార్లగడ్డ

మల్లవల్లి గ్రామంలో రూ.1.05 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన యార్లగడ్డ

గత ప్రభుత్వ హయాంలో నారా లోకేష్ పాదయాత్ర సాకుతో 52 మందిపై పెట్టిన తప్పుడు కేసులు దుర్మార్గం

గతంలో కేడీసీసీ బ్యాంక్‌ను నెంబర్ వన్‌గా నిలిపినట్లే, గన్నవరాన్ని అభివృద్ధిలో ముందుంచుతా: ఎమ్మెల్యే యార్లగడ్డ





**గన్నవరం జనసేన ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే ఆదర్శవంతమైన మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శనివారం బాపులపాడు మండలంలో పర్యటించిన ఆయన రంగన్నగూడెం, మల్లవల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రంగన్నగూడెం గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను, =ఉూూ పథకం ద్వారా రూ.1.32 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులను బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిసి ప్రారంభించారు. సింగన్నగూడెం, రంగన్నగూడెం గ్రామాలకు కలిపి మొత్తం రూ.5.66 కోట్ల నిధులను కేటాయించినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం మల్లవల్లి గ్రామంలో రూ.37.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.67.54 లక్షలతో నిర్మించిన స్వర్ణ గ్రామం భవనం, ఆర్ఎస్‌కే భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. యువగళం పాదయాత్ర రంగన్నగూడెం గ్రామం మీదుగా వెళ్లిందనే నెపంతో 52 మంది అమాయక గ్రామస్తులపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చెరువులను అక్రమంగా తవ్వి మట్టిని దోచుకున్నారని, ఇకపై అక్రమ తవ్వకాలకు తావులేదని స్పష్టం చేశారు. చెరువుల్లోని మట్టిని ప్రార్థనా స్థలాలు, పాఠశాలలు, స్మశాన వాటికలు మరియు రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు. గతంలో కేడీసీసీ బ్యాంక్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన విధంగానే గన్నవరాన్ని కూడా అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని ధీమా వ్యక్తం చేశారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేయగా మరికొన్ని సమస్యలను త్వరిగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మురళీకృష్ణ, ఏండిఓ జోగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, అక్కినేని ధర్మరాజు, పల్లగాని వీరాంజనేయులు, మొవ్వ వేణుగోపాల్, బెజవాడ కృష్ణ, పుసులూరు లక్ష్మీనారాయణ, కసుకుర్తి వేణుబాబు, అక్కినేని కృష్ణాజీ, కొల్లూరు చంద్రకాంత్, లంకా అజయ్, కొమ్మారెడ్డి రాజేష్, కసుకుర్తి కిషోర్, మార్జావలి, చాన్ భాష, చిన్నాల లక్ష్మీ నారాయణ, అక్కినేని గోకుల్, పరమేశ్వరరావు, యనమదల గీతారం, ఆలూరి సురేష్, తమ్మిశెట్టి రాము, తూము ప్రసాద్, గజ్జల సాంబయ్య, వణుకురి జోజి, తూము చంద్రశేఖర్, వేముల శివకృష్ణ, కట్టుబోయిన శ్రీనివాసరావు, యేసోబు, వేముల కాసులు, చిలకపాటి శ్రీనివాసరావు, అన్నే హరికృష్ణ, కసుకుర్తి రంగామణి, మొవ్వ శ్రీనివాసరావు, కనకవల్లి శేషగిరిరావు, మందపాటి రాంబాబు, కొల్లూరు చంద్రకాంత్, లింగం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ పేషెంట్లుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భరోసా

**నెల్లూరు, మే 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి**



జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, 'ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్' పథకం కింద నెల్లూరు జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి అదనపు పోషకాహారం (న్యూట్రీషియన్ ప్రొటీన్ ఫుడ్) అందించేందుకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ , టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు..టీబీ పేషెంట్లకు నిక్షియ్ పోషణ లో బాగంగా అడిషనల్ న్యూట్రీషియన్ సపోర్ట్ అందించాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలిసి విన్నవించామన్నారుతమ విజ్ఞప్తి పై ఎంపీ తక్షణమే సానుకూలంగా స్పందించారన్నారు..జిల్లాలో గుర్తించబడిన సుమారు 700 మంది క్షయ వ్యాధిగ్రస్తులలో, 400 మందికి 6 నెలల పాటు బలవర్ధకమైన ప్రోటీన్లు కలిగిన ఆహార పదార్థాల కిట్లను (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.. ఇందులో ఈ 400 మందిలో కోవూరు నియోజకవర్గానికి చెందిన 103 మంది క్షయ వ్యాధిగ్రస్తులందరికీ పూర్తిగా (100 శాతం) తన వంతుగా ఈ పోషకాహార (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) కిట్లను అందజేస్తామని ఎంపీ తెలిపారన్నారు..ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు సోసైటీ తనవంతుగా ముందుకు రావాలని ఎంపీ సూచించారు.అలాగే టిబి పేషెంట్లందరూ పూర్తి కాలం చికిత్స తీసుకుని వ్యాదిని నయం చేసుకోవాలని తెలిపారన్నారు.. జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు మరియు రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇంత పెద్ద ఎత్తున ముందుకు రావడం పట్ల జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నెల్లూరు పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ భాగస్వామ్యంతోనే జిల్లాను టీబీ రహితంగా మార్చగలమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఎంపీని కలసిన వారిలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు విజయ్ కుమార్ ,శ్రావణ్ కుమార్,హరీష్ ఇతర అధికారులు ఉన్నారు.

# ఎండల పట్ల అప్రమత్తంగా ఉండండి : యార్లగడ్డ

**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

మండుతున్న ఎండల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని పలుప్రాంతాల్లో ఇప్పటికే 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుందని, మరో వారం రోజులపాటు ఇదే రీతిగా ఎండల తీవ్రత కొనసాగటంతోపాటు వడగాల్పులు వీస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటి నుంచి బయటకు రావద్దని ఒకవేళ అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే ఎండ వేడిమి నుండి రక్షణ కోసం తలపై టోపీ పెట్టుకోవాలని, గొడుగు, మంచినీళ్లు సీసా వెంట తీసుకొని వెళ్ళాలని సూచించారు. ఎండ వేడిమికి తలనొప్పి, వాంతులు, నీరసం, తల తిరగడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యశాలకు వెళ్లి తగు చికిత్స పొందాలన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మధ్యాహ్న సమయంలో



ఎండలో తిరగ వద్దని నీడపట్టున ఉండాలని ఎమ్మెల్యే యార్లగడ్డ సూచించారు.

# నెల్లూరు పరమేశ్వరి నగర్ లో పర్యటించిన మంత్రి నారాయణ

- వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న అబ్దుల్ కలాం ఇంటర్ నేషనల్ స్కూల్ కాంక్రీట్ పనులను పరిశీలించిన మంత్రి
- నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించిన మంత్రి

**నెల్లూరు, మే 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**





జిల్లా పరిషత్ పాఠశాలలను ఆధునికరించి 15000 మంది పేద విద్యార్థులకు విద్యను అందించడమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.ఆదివారం 41 డివిజన్లో నిర్మితమవుతున్న డాక్టర్ అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ కాంక్రీట్ పనులను ఆయన పరిశీలించారు అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ పారదర్శకంగా జరుగుతున్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై అనుమానాలు వద్దన్నారు.

రాష్ట్రాన్ని విద్యావస్థలో మొదటిస్థానంలో నిలపాలన్నది యువనేత లోకేష్ ఆలోచన అని అందుకు విప్లవత్మకమైన మార్పులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు.విఆర్సీ ని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశాము అన్నారు. అంతేకాకుండామరో 14 స్కూల్స్ ని విఆర్సీ తరహాలో సిద్ధం చేస్తున్నామన్నారు.అన్నిస్కూల్స్ ని విఆర్సీకి దీటుగా సిద్ధం చేస్తున్నామని అందుకు బీదా మస్తాన్ రావు ,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,టీవీఎస్ స్కూటీలు అధినేత, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ ఇతరులు నుంచి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతున్నదని తెలిపారు. వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ తో స్కూల్ నిర్మాణం జరుగుతోందన్నారు.అన్ని స్కూల్స్ పూర్తయితేనే 15 వేల మంది పెద్దపిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య ఉచితంగా అందుతుంది.

స్కూల్స్ అభివృద్ధికి ముందుకొచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.దుమ్ములేని నగరంకోసం ఎండ్ టు ఎండ్ రోడ్లు వేస్తున్నామన్నారు.డిసెంబర్ కల్లా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాము.

అమృత్ పనులు కూడా ఈ ఏడాది చివరికి పూర్తి చేస్తాము డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతీ పేద విద్యార్థికి ఉన్నత విద్య అందించాలని నారాయణ సార్ సంకల్పించారన్నారు.

సొంత నిధులు,సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారుస్తున్నారు .52 వేల చదరపు అడుగుల్లో వక్ఫ్ బోర్డు స్థలంలో అంతర్జాతీయస్థాయి స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ స్కూలు నిర్మాణం వద్ద భూ పరీక్షలు నిర్వహించి ఫౌండేషన్ గట్టిగా ఉండే విధంగా జియో సింథటిక్ మెటీరియల్ తో నిర్మాణపనులు చేస్తున్నామని తెలిపారు.విద్యకు పేదరికం అడ్డంకి కాకూడదన్న ఆలోచన చాలా గొప్పది అని అది మంత్రి సంకల్పమని కొనియాడారు.వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న స్కూల్ దేశంలోనే ఎక్కడా ఉండబోదు నారాయణ సార్ కృషి పట్టుదలతో అద్భుతమైన స్కూల్ నిర్మాణం జరుగుతోందన్నారు. క్రమంలో నగర మేయర్ దేవరకొండ సుజాత, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, పిడి కిరణ్ కుమార్ వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , యువనేత నారా లోకేష్ పెట్టుబడులు తీసుకువస్తున్నారు.

- నెల్లూరు రూరల్ అభివృద్ధికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు.



**నెల్లూరు, మే 24, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుమార్తె కోటంరెడ్డి సాయి వైష్ణవి విలేకరుల సమావేశం నిర్వహించారు.

కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి యువనేత నారా లోకేష్ కృషి తో భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయి. కోటంరెడ్డి సాయి వైష్ణవి.

20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్టానికి పెట్టుబడులు తీసుకువస్తుంది. కోటంరెడ్డి సాయి వైష్ణవి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువనేత నారా లోకేష్ సహాయ సహకారాలతో నెల్లూరు రూరల్ లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కోటంరెడ్డి సాయి వైష్ణవి. ఇప్పటి వరకు నెల్లూరు రూరల్ లో 658 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతున్నాయి. త్వరలోనే 1000 కోట్ల రూపాయల అభివృద్ధి చేరుకుంటుందని ఆశిస్తున్నా. కోటంరెడ్డి సాయి వైష్ణవి.

తెలుగుదేశం పార్టీకి నెల్లూరు రూరల్ ఒక కంచుకోట. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 కి 100 శాతం గెలిచేందుకు మనమందరం కష్టించి పనిచేద్దాం. కోటంరెడ్డి సాయి వైష్ణవి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 కి 100 శాతం గెలిచి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ గారికి బహుమతిగా ఇద్దాం. కోటంరెడ్డి సాయి వైష్ణవి.

# ఉచితం లేదోయ్... నాలుగు వేలు ఇవ్వాల్సిందే

- సత్యవేడులో ఇసుక
- వ్యాపారం దందా

**నెల్లూరు, మే 24 జనసముద్రం , జిల్లా ప్రతిని ది.**



ఇల్లు కట్టుకుంటున్నారా, ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తుంది. ఇది చెవులారా వినడానికి మాత్రమే. నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో నిర్మాణాలకు ఇసుక కొరత తీవ్రంగా ఉంది ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారు విధి లేక వేలుకు వేలు పోసి ఇసుకను పొందాల్సిన దయనీయ పరిస్థితి వచ్చింది సత్యవేడుకు ఇసుక రావాలంటే, నాగలాపురం మండలం సుబ్బానాయుడు కండ్రిగ, కారని ప్రాంతాల నుంచి తీసుకురావాల్సిందే. అయితే ట్రక్కు ఇసుక నేడు 4 వేలు నుంచి 4500 చొప్పున కొనుగోలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది ఇసుకకు భారీ డిమాండ్ ఏర్పడింది ఇదే అదునుగా కొందరు ధరలు పెంచి నిర్మాణదారి నుంచి డబ్బులు బాగా గుంజుకుంటున్నారు మరికొందరు ఇదే అదునుగా లోకల్ లోకల్ అంటూ, సత్యవేడు మండలం నుంచి తమిళనాడులోని ఎన్ ఎం కండ్రిగ, అచ్చమ్మ నాయుడు కండ్రిగ, మాదర పాకం, మా నెల్లూరు ప్రాంతాలకు తరలించి ట్రక్కు ఇసుకను అక్కడ 8 వేలు చొప్పున విక్రయిస్తున్నారు సరిహద్దులో నిఘా ఉంచాల్సిన పోలీస్ శాఖ నిద్రవస్థకు చేరిపోయిందనే విమర్శలు ఉన్నాయి ఇంకేముంది ఇసుక స్మగ్లర్లు బరితెగించి మధ్యాహ్నవేళలోనే తమిళనాడుకు ఇసుకను తరలిస్తున్నారు ఉచిత ఇసుక లేకపోగాట్రక్కు ఇసుకను 4000 నుంచి 5000 వరకు కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది వీటిపై పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు, తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వల్ల ఇసుక ధరలు ఆకాశంలోకి చేరిపోతున్నాయని నిర్మాణదారులు గగ్గోలు పెడుతున్నారు.

# ప్రజల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చలగాటం

- ప్రజల పట్ల ఇంతటి నిర్లక్ష్యం ఎందుకు
- అసలు విద్యుత్ అధికారులు ఏం చేస్తున్నారు
- ప్రాణ నష్టం జరిగాక విద్యుత్ అధికారులు స్పందిస్తారా

**నెల్లూరు, మే 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



ఉమ్మడి నెల్లూరుజిల్లా దొరవారి సత్రం మండలం పలు గ్రామాలలో విద్యుత్ తీగలు స్తంభాలు మనిషి చేతికి అందే విధంగా క్రింది ఉన్నాయి కూటమి ప్రభుత్వము ఏర్పాటు అయిన తర్వాత వారంలో జన బాట నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు దొరవారి సత్రం మండలంలో జరుగుతుందో లేదో ఎందుకంటే ఏ గ్రామంలో వెళ్లిన ప్రజలు చెప్పే మొదటి మాట మా ఇంటి పైన విద్యుత్తు లైను వేలాడుతూ ఉన్నాయని విద్యుత్ స్తంభాలు పలు సమస్యలతో ప్రజలు తీవ్రంగా కానీ సొంత గ్రామాలలో అసిస్టెంట్ లైన్ నిర్వహించే సమయంలో వీధులు నిర్వహించే విధంగా వ్యవహరిస్తున్నారు విద్యుత్ అధికారులకు తెలియదా లేదా తెలిసి తెలియనట్లుగా లేదా మనకెందుకు మన పని చూసుకుని వెళ్దాం లే అనుకుంటున్నారా అర్థం కావడం లేదు అంటున్న ప్రజలు ఇప్పటికైనా ఉన్న విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలపై పర్యటించి విద్యుత్ శాఖ అధికారులు చేస్తున్న నిర్లక్ష్యాన్ని చూసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అమెరికా వెళ్లిన ఇంటి యజమాని.. అందినకాడికి దోచుకున్న దొంగలు



హైదరాబాద్ (కాప్రా): ఇంటి యజమాని అమెరికా వెళ్లడంతో ఇద్దరు దొంగలు అందినకాడికి దోచుకెళ్లారు. నగరంలోని కాప్రా సర్కిల్ సైనిక్‌పురిలో ఈ ఘటన చోటుచేసుకుంది. కుషాయిగూడ పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.

సైనిక్‌పురిలోని హస్తినాపురికి చెందిన సీహెచ్ విజయలక్ష్మి (68) భర్త మృతిచెందడంతో ఒంటరిగా నివసిస్తోంది. ఆమెకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. వారిద్దరూ అమెరికాలో స్థిరపడ్డారు. విజయలక్ష్మి నెల క్రితం ఇంటికి తాళం వేసి అమెరికాలో ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్లింది. ఆమె వద్ద పనిచేస్తున్న పనిమనిషి యశోదమ్మ ఆదివారం ఉదయం వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దీంతో ఈ విషయాన్ని ఆమె అమెరికాలో ఉన్న యజమాని, బంధువులకు సమాచారం అందించింది. బీరువాలోని మూడు తులాల బంగారం, కేజీ వెండి, రూ.5,000 నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. విజయలక్ష్మి సోదరుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఇద్దరు దొంగలు ఇంట్లోకి ప్రవేశించినట్లు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయింది. దుండగులు కాళ్లకు ఒకే రకం బూట్లు, ముఖానికి మాస్కులు ధరించి ఉన్నారు. చోరీ అనంతరం దొంగలు కారులో పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు.